Name : ........................................................................................ Section : .............. Roll No : ............................

C - 13



*Government*
Telugu Reader – 4

# QUARTERLY EXAMINATIONS
## (SUMMATIVE ASSESSMENT - I)

**Telugu**

**Class : 4** **Time : 2½ Hours**

***Syllabus***

Lessons : 1 – 8

School Stamp

| విద్యా ప్రమాణం | I | II | III | IV | V | VI | VII | మొత్తం గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | | |

**I. వినడం – ఆలోచించి చెప్పడం.**

**1. క్రింది చిత్రం చూడండి. దిగువన అడిగిన ప్రశ్నలకు జవాబులు చెప్పండి.**



**ప్రశ్నలు :**

1) చిత్రంలో ఎవరున్నారు ? వారు ఏం చేస్తున్నారు ?

2) వారు తలపై తెస్తున్నవి ఏమిటి ?

3) అలా వాళ్ళు వరసలో ఎందుకు వస్తున్నారు ? వీళ్ళు వస్తున్న తీరును గమనిస్తుంటే మీకు ఏమనిపిస్తుంది ?

**2. క్రింది ప్రశ్నలకు ఆలోచించి జవాబులు చెప్పండి.**

1) వర్షాలు పడకపోతే ఏమవుతుందో చెప్పండి.

2) ప్లాస్టిక్‌ను వ్యతిరేకిస్తూ మీరేమి మాట్లాడుతారో చెప్పండి.

3) 'జాతీయ జెండా' గేయం దేని గురించి చెబుతుంది.

4) పండుగలకు దేవుళ్ళబొమ్మలను ఇంట్లోనే కాదు వీధుల్లో కూడా పెట్టి అందరూ కలిసి సామూహికంగా పూజలు, సంబరాలు చేసుకుంటారు. ఇలా సామూహికంగా ఊరేగింపులతో జరుపుకునే పండుగలు ఏవేవి ?

**II. ధారాళంగా చదవడం – అర్థం చేసుకొని చెప్పడం. వ్రాయడం.**

**1. క్రింది పేరాను చదవండి. పేరాలో తారుమారైన పదాలను ఉండవలసిన చోట పెట్టి పేరాను తిరిగి వ్రాయండి.**

మహారాజు వీరనరసింహరాయలు తిమ్మరుసును ఉద్దేశించి నీ <u>బయలుదేరిన</u> అనన్య సామాన్యం. ఇదిగో ఈ <u>పట్టు</u> ఉంగరాన్ని ఈ ఉన్నత రత్న <u>పాదం</u> మీద పెడుతున్నాను. మీరు నిలబడిన <u>చిహ్నం</u> నుండి ఇక్కడి దాకా

బంగారు తివాచీ పరచి ఉన్నది కదా ! మీరు ఆ తివాచీపై పీఠం పెట్టకుండా వచ్చి ఉంగరం అందుకొని ప్రతిభ చోటుకు రావాలి. అలా చేయగలిగితే ఈ సువర్ణాంగుళీయకమే మీకు అధికార చోటుగా లభిస్తుంది అని పలికాడు.

**2. క్రింది పేరాను చదవండి. దీని ఆధారంగా ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.**

ఈ మానవులకు ఎంతమాత్రం దయాదాక్షిణ్యాలు లేనే లేవు. మనం వీళ్లకు నీడనిస్తున్నాం. పూలు ఇస్తున్నాం. పండ్లను ఇస్తున్నాం. ఆకులు ఇస్తున్నాం. ఆహారాన్ని ఇస్తున్నాం. ఐనా ఏమాత్రం కనికరం లేదు. మనం చిన్నగా ఉంటే చూడకుండా తొక్కుకుంటూ నడుస్తారు. ఎప్పుడైన బుద్ధిపుడితే నాటుతారు. కనీసం రోజూ నీళ్ళైనా పోయరు. మనలను కాపాడుకోవాలనే ప్రయత్నం చేయరు. మనవల్లనే కదా! ఈ భూమి అంతా పచ్చగా, అందంగా కళకళలాడుతూ చూడముచ్చటగా ఉంటుంది. తమ అవసరాలకోసం మాత్రం విచక్షణారహితంగా నరికివేస్తారు. మళ్ళీ మనలను పెంచాలని, నాటాలని ఏమాత్రం ఆలోచించడం లేదు. మనం లేకుంటే భవిష్యత్తులో వీళ్ళు ఎన్ని కష్టాలు ఎదుర్కొంటారో ! వీళ్ళను చూస్తే జాలేస్తుంది. వీళ్ళు మనలను నాటకున్నా, పెంచకున్నా, అడవుల్లో ఎదిగిన మనని రోజు రోజుకూ నరికివేస్తూ తమ ముప్పును తామే కొనితెచ్చుకుంటున్నారు. కనీసం ఈ బడిపిల్లలైనా మనగోడును వింటారేమో చూద్దాం. పిల్లలూ ! మీరైనా ఏడాదికో మొక్కను నాటండి, నీరుపోయండి, వాటిని కాపాడండి. జాగ్రత్తగా ఎంచండి. మేము పెద్దగా అయి మీకే ఉపయోగపడతాం !

1) పై మాటలు ఎవరు చెబుతున్నారు ? ఎవరిని ఉద్దేశించి చెబుతున్నారు ?

2) పై పేరాకు ఒక పేరు పెట్టండి.

3) చెట్లు ఎవరిని వేడుకుంటున్నాయి ? ఏమని వేడుకుంటున్నాయి ?

4) చెట్లు మనకు ఏ విధంగా ఉపయోగపడతాయి ?

**3. క్రింది పదాలను చదవండి. గేయం ఆధారంగా వాటిని జతపరచి వ్రాయండి.**

| | |
|---|---|
| మూడు రంగుల తోడి | జాతీయ జెండా |
| చక్కగా పాలించు | వెలసిన జెండా |
| విశ్వమోహనముగా | ముచ్చట గూడి |
| తోడు నీడయి | వెలిగిన జెండా |
| వీర భారతజాతి | ధర్మచక్రమ్ము గూడి |

**4. ఈ క్రింది పేరాను చదవండి. గీతగీసిన పదాలు తారుమారై ఉన్నాయి. వాటిని ఉండవల్సిన చోట ఉంచి చదవండి, వ్రాయండి.**

ఒక చవితినాడు వినాయకుడు దేవతల పూజలందుకొని చంద్రుడు వస్తున్నాడు. దారిలో వినాయకుని బాన పొట్టను చూచి పురాణాలు నవ్వాడట. దానికి కోపించిన పార్వతీదేవి చవితినాడు చంద్రుణ్ణి చూసిన వారికి పూజాక్షతలు వస్తాయని శపించింది. దానికి భయపడిన మునులు, దేవతలు తిరిగి చేయమని కోరారు. పూజచేసి నీలాపనిందలు తలపై ఎవరు చల్లుకుంటారో వారికి ఎలాంటి నీలాపనిందలు రావని చెప్పినట్లు శాపపరిహారం చెబుతున్నాయి.

## III. ఆలోచించి సొంతమాటల్లో వ్రాయడం. (స్వీయరచన)

**1. క్రింది లఘు ప్రశ్నలలో మూడింటికి జవాబులు వ్రాయండి.**

1) మీ కాలనీలోని ఎవరి ఇంట్లో ఎక్కువ చెట్లు ఉన్నాయి ? ఎందుకు ?

2) మన జెండా వీరుల త్యాగానికి గుర్తు అని ఎలా చెప్పగలవు ?

3) వినాయకుని విగ్రహాలను మట్టితోనే ఎందుకు చేయాలి ?

4) చెట్లు మనకు ఏ విధంగా ఉపయోగపడతాయి ?

5) తిమ్మరుసు ఎలాంటివాడు ?

6) వాన కురిసేటప్పుడు మీకు ఎలా ఉంటుందో వ్రాయండి.

**2. క్రింది వ్యాసరూప ప్రశ్నలలో రెండింటికి జవాబులు వ్రాయండి.**

1) మహారాజుగారు మంత్రి పదవికి పరీక్ష ఎందుకు పెట్టవలసి వచ్చిందో ఊహించండి.

2) హైదరాబాద్ నగరం విభిన్న మతాలకు, సంస్కృతులకు నిలయం. ఎందుకు ?

3) జాతీయ జెండా గేయ సారాంశం వ్రాయండి.

4) "ఇప్పుడంతా ప్లాస్టిక్ యుగమే బాబూ !" అని కాగితపు సంచి అంది కదా ! ఈ పరిస్థితిని మార్చాలంటే మనమేం చేయాలో వ్రాయండి.

**IV. పదజాలం.**

**1. క్రింది వాక్యాలలో గీతగీసిన పదాలకు అర్థాలు వ్రాయండి.**

1) <u>వసుధకు</u> అందం తెచ్చింది. ____________________

2) <u>మయూరం</u> పురి విప్పి నాట్యం చేస్తుంది. ____________________

3) నాగలికి రెండు <u>వైపులా</u> <u>వృషభాలు</u> కడతారు. ____________________

**2. క్రింది పదాలకు బహువచనాలు వ్రాయండి.**

1) సూది : ____________________ 2) శిష్యుడు : ____________________

3) ఉపకారం : ____________________ 4) దూలం : ____________________

**3. మీరంతా గుణింతాలు నేర్చుకున్నారు కదా ! ప్రక్కనున్న చక్రంలోని అక్షరాలతో గుణింతాన్ని జతచేయండి. ఒక్కొక్క అక్షరంతో వచ్చే పదాలను వ్రాయండి.**

**పదాలు :**




1) __________ 2) __________ 3) __________

4) __________ 5) __________ 6) __________

7) __________ 8) __________ 9) __________

10) __________ 11) __________ 12) __________

13) __________ 14) __________

**4. క్రింది పదాలు చదవండి. ఏవైనా రెండు పదాలను ఉపయోగించి వాక్యాలు వ్రాయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| పుస్తకాలు | కాగితం | చెత్తబుట్ట | ప్లాస్టిక్ | భూమి |
| అవసరం | వినియోగం | రంగు | ముప్పు | కాపాడడం |

1) ____________________ 2) ____________________

3) ____________________ 4) ____________________

5) ____________________

## V. సృజనాత్మకత.

**1. క్రింది వానిలో ఒకదానికి జవాబు వ్రాయండి.**

1) 'జాతీయజెండా' అనే పాఠంలోని రెండు పాదాల ఆధారంగా చిత్రాన్ని గీయండి. రంగులు వేయండి. దాన్ని గురించి వ్రాయండి.

2) వినాయకుని బొమ్మను లేదా ఇంకా ఏదైనా బొమ్మను మట్టితో చేసి రంగులు వేయండి. దాన్ని ప్రదర్శించండి. దాన్ని ఎలా తయారుచేశారో వ్రాయండి. లేదా వినాయకుని బొమ్మ గీయండి. రంగులు వేయండి. వినాయకుని గురించి సొంతంగా ఒక పాట వ్రాసి ప్రదర్శించండి.

3) ప్లాస్టిక్ సంచుల్లాగే పక్షులు కలలో కనిపించి ప్రజ్ఞతో మాట్లాడాయి. గతంలో ఐతే వాటిపట్ల అందరూ ప్రేమగా ఉండేవారని, ఇప్పుడెవరూ పట్టించుకోవడంలేదని వాటి గోడును చెప్పుకున్నాయి. ఆ పక్షులు ప్రజ్ఞతో ఏమి మాట్లాడి ఉంటాయో ప్రజ్ఞకు, పక్షులకు మధ్య సంభాషణను ఊహించి వ్రాయండి.

## VI. ప్రశంస.

**1. క్రింది వానిలో ఒకదానికి జవాబు వ్రాయండి.**

1) పరమానందయ్య గారి శిష్యులు చాలా అమాయకులు కదా ! మరి ఇటువంటి అమాయకులు మనకు ఎదురైతే వారిపట్ల మనం ఎలా ప్రవర్తించాలో చెప్పండి.

2) తిమ్మరుసులాగా మీ స్నేహితులు ఏవైనా పరీక్షల్లో నెగ్గితే ఎలా ప్రశంసిస్తారు ? ఓడిపోతే ఏం చెబుతారు ?

3) ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలంటూ మీ గ్రామంలో అందరూ అనుకున్నారు. ఇందుకోసం మీరు నినాదాలు వ్రాసి ప్రదర్శించండి.

## VII. భాషాజ్ఞానం.

**1. క్రింది వాక్యాలు చదవండి. విశేషణ పదాల క్రింద గీత గీయండి.**

1) కాటుక నల్లగా ఉంటుంది.

2) ఏనుగు పెద్ద జంతువు.

3) సీత అందమైన అమ్మాయి.

**2. క్రింది విశేషణ పదాలను ఉపయోగించి సొంతవాక్యాలు వ్రాయండి.**

1) తెలివైన : ______________________________

2) చిక్కని : ______________________________

3) పొడవైన : ______________________________

**3. క్రింది వాక్యాలను చదవండి. క్రియా పదానికి ముందు విశేషణం చేర్చి వ్రాయండి.**

1) ఈశ్వర్ పరుగెత్తాడు. ____________________

2) అభిజ్ఞ నాట్యం చేసింది. ____________________

3) వహీదా బొమ్మలు చేసింది. ____________________

❁ ❁ ❁